రూపీ సింబల్‌కు రాంరాం!

తమిళనాడులో మరింత ముదిరిన భాషా వివాదం

బడ్జెట్‌లో అధికారిక రూపాయి చిహ్నం తొలగింపు



› 7


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శుక్రవారం FRIDAY 14.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 278 || వెల (Price) రూ.6.50


హోలీ

శుక్రవారం, సూర్యోదయం: 6-25, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం తిథి: పౌర్ణమి పగలు 12-23 వరకు, తదుపరి పాడ్యమి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పూర్తి. వర్జ్యం: పగలు 2-17 నుంచి సాయంత్రం 4-04 వరకు. రాహుకాలం: ఉదయం 10-55 నుంచి పగలు 12-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-49 నుంచి ఉదయం 9-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-37 వరకు. అమృతకాలం: రాత్రి 12-55 నుంచి రాత్రి 2-41 వరకు. మీన సంక్రమణం సాయంత్రం 6-49 గంటలకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనుంచి మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, శాసనసభ్యులు

## బీఆర్‌ఎస్ నిరసన నేతల అరెస్ట్

- జగదీశ్ సస్పెన్షన్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన
- సర్కారు వ్యతిరేక నినాదాలతో మార్మోగిన నెక్లెస్‌రోడ్డు
- నేడు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కేటీఆర్ పిలుపు

# జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

## అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం.. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా వర్తింపు

- తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్
- ఎల్పీ ఆఫీసులోనూ ఉండకుండా నిషేధాజ్ఞలు

### హక్కులు కోరితే బహిష్కరణా?

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారా?
- ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన పోరాటం ఆగదు
- గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలపైనే జగదీశ్ ప్రశ్నలు
- రేవంత్ ఆదేశాలతోనే అనని మాట అన్నట్టు కుట్ర
- రికార్డులు పరిశీలిద్దామని కోరినా వినిపించుకోలె!
- నిప్పులుచెరిగిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజు: హరీశ్ రావు



హైదరాబాద్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): శాసన సభ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. ఆ తర్వాత › 2వ పేజీలో

### రేవంత్ సర్కార్ డైవర్షన్ డ్రామా!

- అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునే యత్నం
- అందులో భాగంగానే బీఆర్‌ఎస్ సభ్యుడిపై సస్పెన్షన్ తీర్మానం
- ఇప్పటికే ప్రభుత్వ వైఫల్యంపై ప్రజలు, ఉద్యోగుల తిరుగుబాటు
- చుట్టుముట్టిన ప్రజా సమస్యలపై సభలో చర్చ జరగకుండా ఎత్తులు
- మరికొందరిపైనా చర్యలకు ప్లాన్?

› 3

## అణచివేత ఆనవాళ్లెన్నో..

# దళిత విద్యపై.. కాంగ్రెస్ కత్తి!

## గుట్టుగా ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీల కుదింపు

నిన్నటి గురుకులాలు.. విద్యార్థుల విజయగాథలు. సర్కారీ విద్య రూపురేఖల్ని మార్చి దేశానికే ఆదర్శంగా నిలిచిన అద్భుతాలు.దళిత కుసుమాలను చైతన్య శిఖరాలకు చేర్చిన సృజనాలయాలు. కానీ ఇప్పుడవే గురుకులాలు కాంగ్రెస్ ఏలుబడిలో నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్నాయి. ఓ వైపు విద్యార్థుల మరణాలు, మరోవైపు పడిపోతున్న ప్రమాణాలు.. వెరసి గురుకులాలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. అలా తగ్గిన అడ్మిషన్లనే సాకుగా చూపి ఎస్సీ డిగ్రీ కాలేజీల కుదింపునకు కాంగ్రెస్ సర్కారు పావులు కదుపుతున్నది.



- రాష్ట్రంలో ఇప్పటికే 5 డిగ్రీ కాలేజీల విలీనం పూర్తి
- తాజాగా మరిన్ని కాలేజీలను తొలిగించే ప్రతిపాదన
- 238 ఇంటర్ కాలేజీల కుదింపుపైనా సర్కార్ నజర్
- అడ్మిషన్లు లేవనే సాకు చూపుతూ ఎత్తివేతకు ఎత్తులు
- వెరసి ఉన్నతవిద్యకు దళితులు దూరమయ్యే పరిస్థితి
- దూరదృష్టితో గురుకులాల్ని ఏర్పాటు చేసిన కేసీఆర్
- పీజీ వరకు చదివేలా దశల వారీగా బలోపేతం
- గురుకులాలపై 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

హైదరాబాద్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): దళిత విద్యార్థులపై కాంగ్రెస్ సర్కారు కక్షకట్టింది. అడ్మిషన్లు లేవనే సాకుతో ఎస్సీ గురుకులాలను కుదించాలని కుయుక్తులు పన్నుతున్నది. ఒకవైపు ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరిట ప్రపంచ స్థాయి విద్యనందిస్తామని ప్రగల్భాలు పలుకుతూ.. మరోవైపు దళిత విద్యార్థులను విద్యకు దూరం చేసే పన్నాగాన్ని గుట్టుగా అమలు చేస్తున్నది. ఇప్పటికే పలు ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీలను ఎత్తివేయగా, తాజాగా మరిన్ని కళాశాలలను ఎత్తివేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఇంటర్ కాలేజీల కుదింపు దిశగా కూడా వేగంగా అడుగులు వేస్తున్నట్టు గురుకుల ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అట్టడుగువర్గాల్లో అక్షరాస్యతను పెంపొందించాలనే లక్ష్యంతో, దూరదృష్టితో కేసీఆర్ ఏర్పాటు చేసి దశలవారీగా విస్తరించిన గురుకుల వ్యవస్థను నేడు కాంగ్రెస్ సర్కారు ప్రణాళిక బద్ధంగా నిర్వీర్యం › 5వ పేజీలో



## దగా పడిన దళిత రైతు

- అప్పు కట్టాలంటూ బ్యాంకు నోటీసు
- ప్రభుత్వం చెప్పింది.. కానీ రుణమాఫీ కాలేదు
- అసలు, వడ్డీ కలిపి 1.25 లక్షలకు చేరిన రుణం
- మిత్తితో కట్టాలని బ్యాంకోళ్లు బెదిరిస్తున్నరు
- మానుకోట రైతు మందుల యాకన్న ఆవేదన › 6
- నర్సింహులపేటలో 20 మందికి తాఖీదులు

రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ పూర్తిచేశామని ప్రభుత్వం ప్రకటించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రసంగించిన గవర్నర్‌తోనూ ఇదే విషయాన్ని చెప్పించింది. కానీ తనకు ఏ మాఫీ కాలేదని, తీసుకున్న అప్పు కోసం బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నాడు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన రైతు యాకన్న. పొలం ముందు నిలబడి తనకు వచ్చిన అప్పు నోటీసును చూపుతున్నాడు. రుణమాఫీలో ఏది నిజం? ఏది అబద్ధం?

# దళిత మంత్రి హవాకు చెక్?

- 'అసలు కాంగ్రెస్' నేతపై కోవర్ట్ రాజకీయం
- రేపటి పోటీ నుంచి తప్పించడమే లక్ష్యం
- సన్నిహితులతో హైకమాండ్‌కు ఫిర్యాదు
- కొద్దిరోజులుగా నేతకు తగ్గిన ప్రాధాన్యం
- ప్రస్తుత శాఖనూ తొలగిస్తారని ప్రచారం
- కమీషన్ల కథలో కొత్త మలుపులెన్నో..!

హైదరాబాద్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పరిపాలన గాడితప్పుతున్నదని, పరిస్థితి క్రమంగా చేయిదాటిపోతున్నదని, గుర్తించిన ముఖ్యనేత వర్గం, తెలివిగా కోవర్టు రాజకీయాన్ని మొదలుపెట్టిందా? భవిష్యత్తులో తనకు పోటీగామారే అవకాశం ఉన్న నేతలను టార్గెట్ చేసి రంగం నుంచి తప్పించేందుకు వ్యూహాన్ని అల్లిందా? ఇందులో భాగంగా రేపటి రోజున అత్యున్నత పదవికి పోటీదారులు కాగలిగే అవకాశం ఉన్న ముగ్గురు కీలక మంత్రులకు ముందస్తుగా పొగబెట్టే ప్రయత్నాలు మొదలయ్యాయా? ఈ క్రమంలో మొట్టమొదటగా దళిత నేత, ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న ఆ నేత మంత్రి పదవికి గానీ, శాఖలకు గానీ ఎసరు రానుందా? అంటే 'అవును' అనే అంటున్నాయి కాంగ్రెస్‌లోని విశ్వసనీయ వర్గాలు. కొన్ని వారాలుగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. ప్రభుత్వంలోని అనేక శాఖల్లో పైనుంచి కిందిదాకా అవినీతి జరుగుతున్నా, ఆర్థిక శాఖలోని అవినీతి మాత్రమే ప్రధానంగా తెరమీదికి రావడమే కాకుండా అటు సామాజిక › 10వ పేజీలో

### గాంధీలకు నేను చాలా దగ్గర!

- సమావేశమైన ఫొటోలు చూపాల్సిన అవసరంలేదు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్ వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి కామెంట్స్‌పై రాజకీయవర్గాల్లో చర్చ
- కాంగ్రెస్ అధిష్ఠానంతో బంధం చెడిందని ప్రచారం › 3
- రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదంటూ వార్తలు
- రాహుల్ 'సిద్ధాంతం' వ్యాఖ్యలతో ఆత్మరక్షణలో సీఎం
- కవరింగ్ కోసమే అడగకుండా ముఖ్యమంత్రి వివరణ?

### సీఎం రేసులో నేను లేను

అసెంబ్లీలో కేసీఆర్ తర్వాత నేనే సీనియర్



- మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ › 10
- కొత్త కార్డులు ఇచ్చిన తర్వాతే సన్నబియ్యం పంపిణీ అని వెల్లడి

### రేపటి నుంచి ఒంటిపూట బడి

ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు › 9

### ప్రజా స్పందన వెల్లడిస్తే అరెస్టులా?

- రైతుల ఆవేదనను ప్రసారం చేసిన జర్నలిస్టులకు సంకెళ్లా?
- మహిళా జర్నలిస్టులకు సంకెళ్లు వేసే సంస్కృతి ఎక్కడిది? › 6
- టెర్రరిస్టులా? దోపిడీ దొంగలా?
- రేవతి, తన్వి అక్రమ అరెస్టుపై జర్నలిస్టు సంఘాల మండిపాటు
- అసహనం అనే అంటువ్యాధి ఫలితంగానే అరెస్టులు: సిబల్




వచ్చిన వరదను వచ్చినట్టుగా ఏపీ తరలించుకుపోవడంతో నాగార్జునసాగర్ అడుగంటింది. ఫలితంగా హైదరాబాద్ తాగునీటి వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 25 ఏండ్లలో ఎన్నడూ లేనివిధంగా మార్చిలోనే ఎమర్జెన్సీ మోటర్ల వాడకానికి జలమండలి చూస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతున్నది. 4.68 కోట్లతో పుట్టంగండి వద్ద ఎమర్జెన్సీ మోటర్ల ఏర్పాటుకు గురువారం అధికారులు టెండర్లు పిలవడం గమనార్హం.






# భద్రాద్రి రాముడికి ఎంత అపచారం!

## ఆరు గంటలు ఆగిన అంకురార్పణ

- రామనవమి వేడుకల ప్రారంభంలో ఘటన
- ఇటీవల ఉప ప్రధాన అర్చకుడి బదిలీ
- ఉత్సవాల కోసం రప్పించాలన్న అర్చకులు
- ఈవో స్పందించకపోవడంతో నిరసన
- భక్తుల అసహనంతో అధికారుల చర్చలు
- ఎట్టకేలకు 10 గంటలకు అంకురార్పణ › 6



అర్చకులతో చర్చలు జరుపుతున్న భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి



# సెంట్రల్ వర్సిటీ భూములపై గురి

## 400 ఎకరాలు విక్రయించేందుకు యత్నం

### రేవంత్ సర్కార్ తీరుపై విద్యార్థుల నిరసన

- సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదని మండిపాటు
- అమ్మకం ఆపకుంటే 'చలో సెక్రటేరియట్'కు హెచ్చరిక
- పాలన చేతగాకే భూముల విక్రయం: విద్యార్థి నేతలు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలోనే ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీగా ఖ్యాతిగాంచింది. సువిశాల ప్రాంగణంలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో సేవలు అందిస్తున్నది. ఈ వర్సిటీ భూములను తెగనమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడంపై విద్యార్థులు భగ్గుమంటున్నారు. ఏటా విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు కొత్త కోర్సులు, పరిశోధనల విస్తరణ, ఇతరత్రా అవసరాల కోసం వర్సిటీని విస్తరించాల్సిన ప్రభుత్వం భూములను అమ్ముకుని సొమ్ము చేసుకునేందుకు › 6వ పేజీలో



### మరో 157 ఎకరాల అసైన్డ్ భూమికి స్కెచ్!

- భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్
- నిన్న కొంగరకుర్దు.. నేడు గుమ్మడిదల › 8
- పారిశ్రామిక వాడల ఏర్పాటుకు పావులు